ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 117 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 2 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :117 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 2 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు...
# కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

- తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
- కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య
- కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం
- ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు."ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకపోతే ఎంత?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఏమన్నారంటే...!**

ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంవోయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంవోయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా?" అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు చెప్పిన లెక్కల

వివరాలు 2లో..

## పెన్ పవర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీ పరమేశ్వరానందగిరి స్వామీజీ చేతుల మీదుగా కార్యక్రమం





**విశాఖపట్నం, పెన్ పవర్, జనవరి 01 :**పెన్ పవర్ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం శ్రీ పరమేశ్వరానం దగిరి స్వామీజీ తమ ఆశ్రమంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ, అనతి కాలంలోనే పెన్ పవర్ పత్రిక పాఠకుల విశేష ఆదరణను సంపాదించుకోవడం అభినందనీయమని అన్నారు. నిజాలను నిర్భయంగా, నిస్సంకోచంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో పెన్ పవర్ తన ప్రత్యేకతను చాటుకుంటోందని స్వామీజీ ప్రశంసించారు. సమాజానికి అద్దంలా నిలిచే వార్తా కథనాలతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్న పెన్ పవర్ పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. 2026 నూతన సంవత్సరంలో పెన్ పవర్ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని, పాఠకుల విశ్వాసాన్ని ఇంకా బలంగా సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సంపాదక బృందానికి, పాత్రికేయులకు స్వామీజీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

### యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్



- మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు
- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ
- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు
- ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆవేదన
- కొత్త ఏడాదిలో నిర్ణయాత్మక ఫలితం చూస్తామని ధీమా

వివరాలు 2లో..

## కొత్త సంవత్సరంలో బిగ్ షాక్..
# రూ. 111 పెరిగిన సిలిండర్ ధర

- 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను పెంచిన చమురు కంపెనీలు
- గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర యథాతథం
- భారీగా తగ్గిన విమాన జెట్ ఫ్యూయల్ ధర



**పెన్ పవర్ డెస్క్:**నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు చమురు కంపెనీలు షాక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. అయితే, ఈ పెరుగుదల

వివరాలు 2లో..

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త...
# వాహనదారులకు భారీ ఊరట


- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత



వివరాలు 2లో..

## దేశం అందరిదీ.. కులమతాలకు
# అతీతంగా ఉండాలి

- సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు
- భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు
- డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు



వివరాలు 2లో..

## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

### తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!



- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు
- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు
- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పరుగులకు సిద్ధమైంది. ఈ రైలుకు సంబంధించిన తొలి రూట్‌ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు అధికారికంగా ప్రకటించారు. అస్సాంలోని గువాహటి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు నడవనుందని

వివరాలు 2లో..

## ఆ 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు...
# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూముల తొలగింపు
- ప్రైవేట్ పట్టా భూములను జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తూ మంత్రి అనగాని తొలి సంతకం
- మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధుల భూములకు కూడా విముక్తి
- జనవరి 2 నుంచి ఇంటింటికీ కొత్త పాస్‌బుక్‌ల పంపిణీకి శ్రీకారం
- భూ అక్రమాల నివారణకు ప్రత్యేక యాప్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో కీలకమైన శుభవార్త అందించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకంగా మారిన 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం

వివరాలు 2లో..

## ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు



- భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు
- రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా సతమతం

**పెన్ పవర్ డెస్క్:**భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ-టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని

వివరాలు 2లో..

## 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం...

### డిసెంబరు 27న రికార్డు స్థాయిలో విక్రయాలు



- 2025లో రికార్డు స్థాయిలో శ్రీవారి లడ్డూల విక్రయాలు
- మొత్తం 13.52 కోట్ల లడ్డూలను విక్రయించిన టీటీడీ
- 2024తో పోలిస్తే 1.37 కోట్ల లడ్డూలు అదనం
- భక్తుల రద్దీ, నాణ్యతపై నమ్మకమే అమ్మకాలు పెరగడానికి కారణం

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రీ ఎంట్రీ ఏ పార్టీ నుంచి?

వైసీపీ టిక్కెట్ కు మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం కనిపిస్తుంది. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే గురునాథ రెడ్డి తిరిగి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. తమ కుటుంబం తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతుందని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తామని గురునాథ రెడ్డి ప్రకటించడం ఇప్పుడు అనంతపురం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాల్లోకి తిరిగి రీ ఎంట్రీకి ఆయన సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. గత కొన్ని దఫాలుగా పోటీకి దూరంగా ఉన్న గురునాథ రెడ్డి ఈ సారి మాత్రం పోటీకి సిద్ధమవుతున్నారు.

**వైఎస్ హయాంలో...**

రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి బి. గురునాథరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన తన సోదరుడు బి. నారాయణ రెడ్డి అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో అనంతపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తొలిసారి శాసనసభకు ఎన్నికయ్యాడు. బి.గురునాథరెడ్డి వై.యస్. రాజశేఖరరెడ్డి కి అనుంగు శిష్యుడిగా పేరుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం 2012లో ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీని విడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

**వైసీపీ నుంచేనా...మరి ఇంకా ఏదైనా?**

తర్వాత 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో గురునాథరెడ్డి వైసీపీ తరపున పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు, ఆయన అనంతరం వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యుడిగా నియమితుడయ్యారు. గురునాథరెడ్డి 2017 నవంబర్ 30న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే టీడీపీలో తనకు తిరిగి ప్రాధాన్యత లభించకపోవడంతో గురునాథరెడ్డి అనంతరం 2018లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అయితే 2019, 2024 లో ఆయనకు వైసీపీ టిక్కెట్ దక్కలేదు. దీంతో ఈసారి ఆయన ఏ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి

సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు. ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు. "మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు. "ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తాం" అని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' (ఖ్ఎ) ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనూ×) గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది. ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది. కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని చీనూ× స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు

లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు. వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు చీనూ× చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని చీనూ× తెలిపింది.

### ఆ 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు...

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

తన శాఖలో తొలి సంతకం చేశారు. మంత్రి ఆదేశాల ప్రకారం, ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుంచి సంపూర్ణంగా తొలగించారు. ఈ భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినా లేదా చేయకపోయినా, అధికారులే సుమోటోగా చర్యలు తీసుకుని జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సరైన పత్రాలు ఉన్న మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగుల భూములతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా ఈ నిషిద్ధ జాబితా నుంచి మినహాయించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం (జీవోఎం)లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీహోల్డ్ భూములపై రెండు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని, ఫిబ్రవరి నుంచి దీని అమలు ప్రారంభమవుతుందని

హామీ ఇచ్చారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ వెళ్లి రైతులకు కొత్త పాస్‌బుక్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు. భూ అక్రమాలను అరికట్టేందుకు ఆధార్‌తో సర్వే నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భూ వివాదాల్లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. భూ లావాదేవీలు ఇకపై సులభతరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

- మొదటి పేజీ తరువాయి

ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఈ రైలు టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఇటీవల కోటా-నాగ్దా సెక్షన్‌లో నిర్వహించిన ఫైనల్ ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా దూసుకెళ్లింది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉండగా.. ఇందులో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఒకేసారి మొత్తం 823 మంది ప్రయాణించేలా దీనిని రూపొందించారు. వ్యాపారవేత్తలు, కుటుంబాలు, విద్యార్థులతో పాటు పర్యాటకులకు ఈ రాత్రిపూట ప్రయాణం (ఓవర్‌నైట్ జర్నీ) ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

టికెట్ ధరల విషయానికొస్తే.. ఆహారంతో కలిపి థర్డ్ ఏసీకి సుమారు రూ. 2,300, సెకండ్ ఏసీకి రూ. 3,000, ఫస్ట్ ఏసీకి రూ. 3,600గా ఉండనున్నట్లు సమాచారం.

ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ ఈ రైలును తీర్చిదిద్దారు. ఎర్గోనామిక్ బెర్తులు, ఆటోమేటిక్ డోర్లు, అత్యాధునిక లైటింగ్, శబ్దం రాకుండా ప్రత్యేక చర్యలు, కవచ్ యాంటీ కొలిజన్ సిస్టమ్ వంటి ఆధునిక హంగులు ఇందులో ఉన్నాయి. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో కూడిన ఈ వందే భారత్ స్లీపర్.. రాత్రి ప్రయాణాల్లో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుందని రైల్వే శాఖ తెలిపింది.

# ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

ఆదేశించింది. ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన ూ×-357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన ూ×-358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్ (వీజూ)' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది. మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం (ూ×జ 887) ఇంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

# 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం...

- మొదటి పేజీ తరువాయి

లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం.

2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది.

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

- మొదటి పేజీ తరువాయి

ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా రాలేదు" అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ హోటళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు" అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.

# నూతన సంవత్సరం వేళ గ్యాస్ సిలిండర్ షాక్.. రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

- మొదటి పేజీ తరువాయి

గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## పెన్ పవర్2026 క్యాలెండర్ ఆవిష్కరణ.

## పాఠకులతో దూసుకుపోతున్న పెన్ పవర్ పత్రిక.







**పెన్ పవర్, కంభం జనవరి 1**

నూతన సంవత్సర వేడుకలను అభిమానులు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. కంభం పట్టణంలోని వ్యాపారులు కర్ణా రాకేష్ రెడ్డి వైసీపీ మండల పార్టీ కార్యదర్శి అల్లపురెడ్డి రఘునాథరెడ్డి శీలం రామ సత్యనారాయణ రెడ్డి వైసీపీ జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , రమేష్ రెడ్డి శివరామిరెడ్డి పఠాన్ షాహిద్ యశస్విని వైద్యశాలలో డాక్టర్ షర్మిల భర్త దండు విద్యాసాగర్ వారి సిబ్బంది అభిమానులు తో పాటు కేక్ కట్ చేసి అభిమానుల మధ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు పలువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పెన్ పవర్ పత్రిక అందరి మన్ననలను పొందుతూ వాస్తవాలను ప్రజలకు పాఠకులకు అందిస్తూ తెలుగు రాష్ట్రాలలో అందరి మన్ననాలను పొందడం అభినందనీయమని వారు అన్నారు. అందరికీ ఆమోదయ యుగమైన వార్తలు ఇస్తూ అందరి అభిమానాలను పొందగొన్న పత్రిక అన్నారు . క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం పెన్ పవర్ పత్రికలతో పాటు క్యాలెండర్ ప్రతి ఏడాది అభిమానులకు ఆమోదయోగ్యమైన క్యాలెండర్ ఇస్తున్నారని వారన్నారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ ఏడాది ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వారు అభిప్రాయపడ్డారు.

పెన్ పవర్ ప్రకాశం

# కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 1**

కనిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కనకపట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ వనంలో నిర్వహించిన వేడుకలు తిరునాళ్లను తలపించాయి. శాసనసభ్యులు ఉగ్ర ఈవేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వేడుకలకు కుటుంబ సమేతంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే ఉగ్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భైరవ వనం వైపు వెళ్లే దారి పొడవునా స్వాగత ఫ్లెక్సీలతో పాటు వేడుకల ప్రాంగణం జనసందోహంతో కిటకిటలాడింది. చిన్నారుల కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ట్రాంపోలిన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, జబర్దస్త్ బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళల కోసం గేమ్స్ జోన్, చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్క్‌లో చిన్నారులు ఉల్లాసంగా గడిపారు. బొకేలు వద్దు% ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఉగ్ర ఇచ్చిన పిలుపుకు స్పందించిన ప్రజలు, అధికారులు, కూటమి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్కడ ఏర్పాటు చేసిన హుండీలో తమ వంతు విరాళాలను అందజేశారు. భైరవవనం పార్క్ లో అధికారులతో కలసి మొక్కను నాటారు. నూతన సంవత్సర వేడుకలలో నియోజకవర్గం నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### వేలాదిమందితో కిటకిటలాడిన ప్రాంగణం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డ వివిధ వర్గాల ప్రజలు

### పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు

### ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి 2 లక్షలకు పైగా విరాళాలు

**కందుకూరు పెన్ పవర్, జనవరి 1**

కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇంకా బిజెపి జనసేన నేతలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. ముందుగా పట్టణ టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన 40 కిలోల భారీ కేకును ఎమ్మెల్యే నాగేశ్వరరావు కట్ చేసి, నియోజకవర్గ ప్రజల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ నేతలు యాపిల్ దండతో, సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. కందుకూరు పట్టణం తో పాటు కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు, గుడ్లూరు మండలాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో టిడిపి కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పేందుకు కార్యకర్తలు క్యూ కట్టారు. ఇంకా పలు శాఖల అధికారులు, పలు రాజకీయపార్టీల నేతలు తరలివచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు అధికంగా కనిపించారు. మరోవైపు ఏడాది వేడుకలను వినూత్నంగా జరగాలని ఆశించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తన వద్దకు వచ్చేవారు శాలువాలు, పూలదండలు, బొకేలు తీసుకురావద్దని ముందుగానే సూచించారు. పేద పిల్లల చదువులకు అవసరమైన వస్తు సామాగ్రి తీసుకురావాలని, కందుకూరు లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి మంచి మనసుతో విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నాయకులు, కార్యకర్తలు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు తీసుకొచ్చి ఎమ్మెల్యే కి అందించారు. మరి కొంతమంది ఆసుపత్రి అభివృద్ధికి స్వచ్ఛందంగా నగదు రూపంలో విరాళాలు అందించారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు 55,555 రూపాయలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు 50 వేలు, ఇంకా మరి కొంతమంది కలిపి సుమారు రెండు లక్షలకు పైగా విరాళాలను ఎమ్మెల్యే చేతికి అందించారు. ఎంతో వారందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరావు మనస్ఫూర్తిగా అభినందించారు. వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు తీసుకువచ్చిన వివిధ రకాల పండ్లను, స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సుమారు వందమందికి పైగా రోగులు, సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, గల్లా శ్రీనివాసరావు, చల్లా నాగేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, రావూరి రామకోటయ్య, తానికొండ శ్రీను, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, మంచిరాజు వెంకట మురళీమోహన్, ఎన్. రాధాకృష్ణమాచార్యులు, గొర్రెపాటి సాంబయ్య, షేక్ రఫీ, షేక్ మున్న, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, ఉన్నం కొండలరావు, కల్లూరి శైలజ, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.












## గిద్దలూరు పట్టణంలో తండోపతండాలుగా

# జనసందోహం..

### ఎమ్యెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అపూర్వ రీతిలో శుభాకాంక్షలు.

### అట్టహాసంగా కొత్త సంవత్సర వేడుకలు





**గిద్దలూరు, పెన్ పవర్ జనవరి 1**

2026 నూతన సంవత్సర వేడుకలను గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించారు. అర్ధవీడు,కంభం, బెస్తవారిపేట, కొమరోలు, గిద్దలూరు రూరల్, గిద్దలూరు మున్సిపాలిటీ నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కదలి వచ్చాయి.పార్టీ కార్యాలయ పరిసరాలన్నీ, పరిసర వీధులన్నీ ఇసుక వేస్తే రాలనంత జనబాహుళ్యం చోటుచేసుకుంది. నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, సానుభూతిపరులు,వివిధ వర్గాల ప్రజలు వేలాదిగా భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలంటే పూలమాలలు, బొకేలు, మిఠాయిలతో హడావుడి ఉంటుంది. అయితే గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపు మేరకు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని ఆయన పిలుపునివ్వటంతో,, ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించింది.కార్యాలయానికి వచ్చిన, కార్యకర్తలు , అభిమానులు, ప్రజలు, అధికారులు, కేవలం శుభాకాంక్షలు తెలపడమే కాకుండా పెద్ద ఎత్తున నోట్ పుస్తకాలను, పెన్నులను అందజేశారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయం పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సేకరించిన ఈ విద్యా సామగ్రిని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూసమాజ మార్పు చదువుతోనే సాధ్యమని నూతన సంవత్సరంలో విద్యార్థుల భవిష్యత్తుకు చిన్నపాటి సాయం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు నాయకులకు శుభాకాంక్షలు గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులకు వారి అనుచరులు, అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త కుందూరు నాగార్జున రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి,గిద్దలూరు ఎంపిపి కడప లక్ష్మి-వంశీధర్ రెడ్డి,వైఎస్సార్ సీపీనాయకులు కామూరి రమణారెడ్డి తదితర నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంబరాన్ని అంటిన నూతన సంవత్సర వేడుకలు

## బుధవారం అర్ధరాత్రి వరకు ఆనందోత్సవాలలో మునిగి తేలిన యువకులు.

## గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యకర్తల సందడితో కళకళలాడిన రాజకీయ నాయకుల నివాసాలు.

**కొమరోలు పెన్ పవర్ జనవరి 1**

కొమరోలు మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. 2025 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరం 2026 స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి సంబరాలు చేసుకుంటూ యువకులు ఆనంద ఉత్సవాలలో మునిగి తేలారు. బుధవారం రాత్రి 9 గంటల నుంచి యువకులు సంబరాలు చేసుకున్నారు .అర్ధరాత్రి కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు .ఆ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేసి పర్యవేక్షించారు. కాగా గురువారం ఉదయం నుంచి పలు పార్టీల కార్యకర్తలు తమ పార్టీల నేతలు వెళ్లి వారిని పూలమాలలు,శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .కొమరోలు మండల సీనియర్ వైసీపీ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి నివాస గృహానికి వైసిపి నేతలు , కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లి నాదెళ్ల సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అలాగే చింతలపల్లి లో ఉంటున్న మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి ఆ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు తండోపతండాలుగా తరలివెళ్లి సారే వెంకట నాయుడుకు ,ఎంపీటీసీ సభ్యురాలు సారే సుజాతకు, సర్పంచ్ సారే రమణమ్మకు, మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీనితో రాజకీయ నేతల నివాస గృహాలు కార్యకర్తలు



అభిమానులతో నిండి సందడిగా కోలాహలంగా మారాయి. తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులకు ,నేతలు అల్పాహార ,భోజన విందు ఏర్పాటు చేశారు .కాగా తెలుగుదేశం పార్టీ శిబిరంలో నూతన సంవత్సర ప్రారంభం రోజున విషాదఛాయలు అమ్ముకున్నాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి( 86 )ఈనెల 1వ తేదీ ఉదయం గోపానిపల్లెలోని ఆయన నివాస గృహంలో కన్నుమూశారు. దీనితో వీరం రెడ్డి ,ముత్తుముల నివాసాలలో తెలుగుదేశం పార్టీ శిబిరాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ఆవేదనకు విషాదానికి, గురయ్యారై, తమ ప్రియతమ నేతకు నివాళు లర్పించారు .ఇక మండల స్థాయి అధికారులకు కార్యాలయాల సిబ్బంది



శాలువా పూల మాలలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1వ తేదీన ఐక్య సెలవు ప్రకటించడంతో విద్యాసంస్థలలో విద్యాసంస్థలలో నూతన సంవత్సర వేడుకలు కనిపించలేదు. కాదా ఎస్బిఎన్ఆర్ఎం విద్యాసంస్థల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు గురువారం ఉదయం గోపాలపల్లిల నివాసం ఉంటున్న ఆ పాఠశాలల కరస్పాండ్ బంధువుల నారాయణమ్మ నివాసగృహానికి వెళ్లి మాజీ కరస్పాండెంట్ స్వర్గీయ బంధువుల నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా కరెస్పాండెంట్ నారాయణమ్మకు, ప్రధానోపాధ్యాయులు బంధుగుల సుబ్బారెడ్డి కి, ప్రిన్సిపాల్ రేవతికి ,ఎస్ఎల్వి సొసైటీ చైర్మన్ బంధుగుల వెంకట రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరలో ప్రతి ఒక్కరూ క్రీస్తును తెలుసుకుని సుఖ సంతోషాలతో ఉండాలి

*క్రీస్తు సంఘము డైరెక్టర్ చాట్ల గంగయ్య*





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 1**

మండల కేంద్రంలోని గురువారంభారత్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న టౌన్ క్రీస్తు సంఘము బిల్డింగ్ నందు నూతన సంవత్సర కృతజ్ఞత ప్రార్ధన కూడిక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘము డైరెక్టర్ సువార్తికులు చాట్ల గంగయ్య వాక్య పరిచర్య చేశారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి చంద్ర శేఖర్ పంపిన కేక్ ను కట్టింగ్ చేసి విశ్వసులు అందరూ పంచుకుని ఎంఎల్ఏ కొరకు కుటుంబం కొరకు అందరూ ప్రార్ధన చేసిరి, అనంతరం క్రీస్తు సంఘము క్రొత్త సంవత్సర క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పులుకూరి యోహాను ఒంగోలు ప్రకాష్ రావు సువార్తికులు చాట్ల రాజు బేతం యోహాను భూదాల సుబ్బయ్య బోయలపల్లి ఏసయ్య దర్శనం ఏలియా పులుకూరి కోటేష్ పులుకురి జయరావు రాజేష్ బెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రను కలసిన బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు



**పొదిలి, పెన్ పవర్, జనవరి 1**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని బెల్లంకొండ విద్యాసంస్థ ల అధినేతలు కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నాడు కనిగిరిలోని ఉగ్ర నరసింహారెడ్డి నివాసంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే ఉగ్ర నరసింహారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనిల్‌కు శుభాకాంక్షల వెల్లువ



**పొదిలి, పెన్ పవర్, జనవరి 1**

రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం నాయకులు వరికుంట్ల అనిల్ కుమార్ కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పొదిలిలో అనిల్ కుమార్ ను కలసిన పలువురు ప్రముఖులు, తెలుగుదేశం నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పలువురికి అనిల్ కుమార్ తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కందులను కలసిన తెలుగుదేశం నాయకులు









**పొదిలి, పెన్ పవర్, జనవరి 1**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని మండల తెలుగుదేశం నాయకులు పలువురు కలుసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నాడు మార్కాపురంలోని కందుల నివాసంలో కలుసుకొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కందులను కలసిన వారిలో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర ఆహార సలహా సంఘం సభ్యురాలు, ప్రముఖ డాక్టర్ స్వర్ణ గీత, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు తదితరులు ఉన్నారు.

## పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలసిన సిబ్బంది



**పొదిలి, పెన్ పవర్, జనవరి 1**

పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసను సిబ్బంది కలుసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆయన క్లినిక్ లో కలుసుకున్న సిబ్బంది శాలువా, పూలదండలతో సత్కరించడంతోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు నాయక్ తోబాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి శ్రేణులు



**పెద్ద దోర్నాల పెన్ పవర్, జనవరి 01**

2026 నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండలంలోని వైసీపీ నాయకులు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి వైసీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లి ఆయనకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గం కన్వీనర్ వెన్న వెంకటేశ్వర రెడ్డి మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు రావికింది రామారావు. సచివాలయం కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి మొద్దు తిరుపతిరావుమరియు ఇతర సోషల్ మీడియా కార్యకర్తలు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 1**

గిద్దలూరు వైఎస్ఆర్సీపీ నాయకులు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు వైసీపీ కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్ రెడ్డి అభిమానులు ప్రవీణ్ కుమార్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కూడా కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## దద్దాల ఆధ్వర్యంలో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

### - పోటెత్తిన నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ శ్రేణులు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 1**

స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరరం వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాన నాయకుడు దద్దాల నారాయణ యాదవ్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయం జనసంద్రంలా మారింది. ఈసందర్భంగా నూతన సంవత్సర భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని దద్దాల ఆకాంక్షించారు. కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, పాలగుల్ల మల్లికార్జున రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, గాయం బలరామిరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, ఓకే రెడ్డి, పులి శాంతి, తమ్మినేని సుజాత, ఆవుల భాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, అయిమొల్ల నాగమణి, కస్తాల బేబీ, ఓరుగంటి పద్మావతి, పందిటి వెంకటలక్ష్మి, సిరుప గోవర్ధన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ రసూల్, షేక్ గయాజ్, రామనబోయిన శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, రాచపూడి మాణిక్యాల రావు, పలువురు కౌన్సిల్లర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామస్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యుల తో పాటు పార్టీ, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి కన్నుమూత

**కొమరోలు సర్పంచ్‌గా, జడ్పిటిసి సభ్యులుగా మండల ప్రజలకు సేవలు అందించిన రాఘవరెడ్డి.**

**వీర రాఘవరెడ్డి మృతితో వీరం రెడ్డి ,ముత్తుముల కుటుంబాలలో, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలలో నెలకొన్న విషాదఛాయలు.**

**రాఘవరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించిన పలువురు నేతలు.**






**కొమరోలు పెన్ పవర్ జనవరి 1**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,కొమరోలు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, కొమరోలు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి (86)గురువారం ఉదయం కన్నుమూశారు. గోపాని పల్లి గ్రామానికి చెందిన వీర రాఘవరెడ్డి మండలంలో ప్రముఖ రాజకీయ నాయకునిగా పేరు ప్రఖ్యాతలు పొందారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ,కార్యకర్తల అభ్యున్నతికి కృషి చేశారు. కొమరోలు గ్రామ పంచాయతీకి దాదాపు రెండు దశాబ్దాల పాటు సర్పంచిగా పనిచేసి పంచాయతీ అభివృద్ధికి పాటుపడ్డారు .ఒక పర్యాయం జడ్పిటిసి సభ్యులుగా ఎన్నికై ఐదేళ్లపాటు ఆ పదవిలో కొనసాగారు .వీర రాఘ వరెడ్డి ప్రస్తుత గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులకు మామ ,కాగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి వీర రాఘువరెడ్డి కూతురును వివాహం చేసుకున్నారు. దీనితో వీరం రెడ్డి, ముత్తుముల కుటుంబాల మధ్య మరింత సన్నిహిత సాన్నిత్యం ఏర్పడింది. గత ఏడాదిగా వీర రాఘవరెడ్డి అనారోగ్యానికి గురై ఇంటికి పరిమితమై , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి,కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డికి రాజకీయంగా కుడి భుజంగా ఉంటూ వారికి సూచనలు సలహాలు ఇచ్చేవారు . గురువారం ఉదయం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు తమ నివాసగృహానికి తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు వస్తారని తెలిసిన రాఘవరెడ్డి స్నానం చేసి దుస్తులు ధరిస్తుండగా ఒకసారిగా మంచంపై కుప్పకూలి పడిపోయి తుది శ్వాస విడిచారు. దీనితో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు రాఘవరెడ్డి నివాసానికి చేరుకున్న ముత్తుముల సంజీవరెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు ,కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు, ఆవేదన గురయ్యారు. రాఘవరెడ్డి మృతితో వీరం రెడ్డి, ముత్తుముల కుటుంబాలలో, గోపానిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .ఇక మండల దేశం పార్టీ నేతలు, కార్యకర్తలు విషాదంలో మునిగిపోయారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి మృతి చెందినట్లుగా సమాచారం అందుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,గిద్దలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మొత్తములో కృష్ణ కిషోర్ రెడ్డి, గిద్దలూరు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,బద్వేలు మాజీ శాసనసభ్యురాలు విజయమ్మతో పాటు పలు ప్రాంతాల నుంచి పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు గురువారం గోపానిపల్లి గ్రామానికి చేరుకుని వీర రాఘవరెడ్డి భౌతికాయం పై పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయనతో గల పరిచయం సన్నిహిత సాన్నిత్యం, ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆవేదనకు గురయ్యారు. ఇక ముత్తుముల సంజీవరెడ్డి ఉదయం నుంచి గోపానిపల్లి లోనే ఉంటూ, కుటుంబ సభ్యులను,పార్టీ నేతలు కార్యకర్తలను ఓదారుస్తూ, కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.వీర రాఘవ రెడ్డికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు . రాఘవరెడ్డి సతీమణి విజయమ్మ గత మూడు సంవత్సరాల క్రితం మృతి చెందారు. వీర రాఘవరెడ్డి భౌతికకాయానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లుగా ముత్తుముల సంజీవరెడ్డి, రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు.

# వార్డెన్ నజీర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 1**

మార్కాపురం పట్టణంలో వైయస్సార్సీపి పార్టీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలోనూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ నాయకులు కలిసి వార్డెన్ నజీర్ సార్ ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో 18వ బ్లాక్ ఇంచార్జ్ సయ్యద్ గఫూర్, వార్డు అధ్యక్షుడు మండ్ల శీను, వార్డు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షైక్ మహబూబ్ బాషా, షైక్ ఖాసీం (సిఎం), టీ. నాగార్జున రెడ్డి,జాఫర్, కుందూరు శ్రీనివాసరెడ్డి, రఫీ, రమణ,ఈసుబ్, ఖామర్, యాగో నారాయణ, రహమతుల్లా, అజమాతుల్లా, ఇమాంసా, శివ లింగం, పీరా, షైక్ మహమ్మద్ రఫీ, మస్తాన్, చక్రపాణి,కాశయ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

26

నేడు గుండ్లపాలెంలో రీ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ.

**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 01:**

మండలం పరిధిలో ఉన్న గుండ్లపాలెం సచివాలయములో నేడు అనగా 2వతేదే శుక్రవారం కొత్తగా మంజూరు అయిన రీ సర్వే పాస్ పుస్తకముల




పంపిణీ కార్యక్రమము జరుగునని స్థానిక తహశీల్దార్ బాల కిషోర్ గురువారం తెలిపారు. కావున గుండ్లపాలెం సచివాలయంలో పరిధిలో ఉన్న సంబంధిత రైతులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమకు సంబంధించి ఏవైనా రెవిన్యూ సమస్యలు ఉంటే తెలియజేసి, పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గుడ్లూరు మండల తహశీల్దార్ బాల కిషోర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యం

**పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్, జనవరి 1**

విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ చెప్పారు. గురువారం నాడు పొదిలి పట్టణ శివారు లోని కస్తూరిబా పాఠశాల లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి తో పాటు దేశాభివృద్ధి కూడా సాధ్యపడుతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపొందింపబడుతుందనే నానుడిని సీఐ రాజేష్ కుమార్ ఈ సందర్భంగా ఉదాహరించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలు నెరవేరే విధంగా కృషి చేయాలని సిఐ రాజేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో అందరు సంతోషంగా జీవించాలి

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 1**

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దరవీడు, పెద్ద దోర్నాల మండలాల్లోని ఎంపీపిలు, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు,పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను భారీ గజమాలతో సత్కరించి,నోట్ బుక్స్,పెన్నులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు.అనంతరం నాయకులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంత కిరణ్ గౌడ్,జెడ్పీటిసి చెదూరి విజయ్ భాస్కర్,వైసీపీ మండల కన్వీనర్లు,ఏకుల ముసలా రెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు, పొలిరెడ్డి కృష్ణ రెడ్డి,గంట వెంకట రమణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కందూరి కాశి విశ్వనాద్,సర్పంచులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెడ్డిచెర్ల సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ రవి నిర్లక్ష్యంతో ఎనర్జీ అసిస్టెంట్ విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలు

**ఎల్ సి ఇచ్చానని షిఫ్ట్ ఆపరేటర్ తప్పుడు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ స్తంభం పైకెక్కిన జేఎల్ఎం సామెల్ జాన్సన్ -విద్యుత్ లైన్ కు విద్యుత్ ప్రసారం జరుగుతూ ఉండటంతో విద్యుత్ షాక్ తగిలి కాలిన గాయాలతో కింద పడ్డ జేఎల్ఎం జాన్సన్.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 1**

విద్యుత్ స్తంభం కు బిగించిన విద్యుత్ తీగ తెగి మంటలు వ్యాపిస్తున్నాయనే సమాచారం అందడంతో వాటిని సవరించేందుకు బ్రాహ్మణపల్లి సమీపంలోని పొలాలకు వెళ్లి విద్యుత్ స్తంభం పైకెక్కిన బ్రాహ్మణపల్లి సచివాలయం అసిస్టెంట్ జాన్సన్ విద్యుత్ శాఖ గురై తీవ్ర గాయాల పాలైన సంఘటన గురువారం ఉదయం జరిగింది. బ్రాహ్మణపల్లి కు చెందిన రైతు మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు, బ్రాహ్మణపల్లి కి చెందిన మహేశ్వర్ రెడ్డి అనే రైతు పొలంలో గల విద్యుత్ స్తంభంపై గల తీగ గురువారం ఉదయం 10 గంటల సమయంలో తెగి మంటలు రావడంతో మహేశ్వర్ రెడ్డి సమాచారాన్ని బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ జాన్సన్ కు ఫోన్ ద్వారా అందించాడు. కొమరోలు లో ఉన్న జాన్సన్ వెంటనే బ్రాహ్మణపల్లి పొలాలకు వెళ్లి పరిశీలించాడు .స్తంభం కు బిగించిన విద్యుత్ తీగ తెగి వేలాడుతూ మంటలు రావడానికి గమనించాడు. వెంటనే రెడ్డిచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తున్న రవి కి ఫోన్ ద్వారా సమాచారం అందించి తెగిన విద్యుత్ తీగను సవరించేందుకు ఎల్సి ఇవ్వవలసిందిగా ఫోన్ ద్వారా కోరి ఫోన్ ఆఫ్ చేయకుండా లైన్ లోనే ఉంటూ ఫోను చొక్కా జేబులో ఉంచుకొని, రవి ఎల్సి ఇచ్చానని చెప్పటంతో జాన్సన్ విద్యుత్ స్తంభం పైకి ఎక్కి తెగిన తీగను సవరించే ప్రయత్నం చేస్తుండగా, విద్యుత్ తీగ నుంచి విద్యుత్ ప్రసరిస్తూ ఉండటంతో జేఎల్ఎం జాన్సన్ విద్యుత్ శాఖ గురై విద్యుత్ స్తంభ పైనుంచి కింద పడ్డాడు. అయితే స్తంభం కిందనే ఉన్న రైతు మహేశ్వర్ రెడ్డి ప్రమాదాన్ని ఊహించి జాన్సన్ నేలపై పడకుండా పట్టుకోవడంతో జాన్సన్ తలకు గాయాలు కాలేదు. అయితే విద్యుత్ స్తంభంపై ఉన్నప్పుడే విద్యుత్ షాక్ తగలడంతో జాన్సన్ చేతులకు శరీర భాగాలకు తీవ్ర కాలిన గాయాలయ్యాయి. గాయపడిన జాన్సన్ ను రైతులు కొమరోలు లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ఆస్పత్రిలో జాన్సన్ చికిత్స పొందుతున్నాడు. గతంలో కూడా షిఫ్ట్ ఆపరేటర్ రవి ఇచ్చిన తప్పుడు సమాచారంతో సుబ్బరాయుడు అనే జేఎల్ఎం విద్యుత్ షాక్ గురి చాలా కాలం పాటు ఆసుపత్రిలో ఉంటూ మృత్యువుతో పోరాడి బయటపడ్డాడు. షిఫ్ట్ ఆపరేటర్ రవి ఇస్తున్న తప్పుడు సమాచారంతో తాము తీవ్ర ఇబ్బందులకు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని పలువురు విద్యుత్ శాఖ సిబ్బంది ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున తప్పుడు సమాచారం ఇస్తూ ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న షిఫ్ట్ ఆపరేటర్ రవిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యుత్ ఉద్యోగులు కోరుతున్నారు.

# వీర రాఘవరెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి, తమ కుటుంబానికి తీరనిలోటు

**వీర రాఘవరెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, టిడిపి నేత కృష్ణ కిషోర్ రెడ్డి.**

**వీర రాఘవరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన ముత్తుముల సోదరులు.**





**కొమరోలు పెన్ పవర్ జనవరి 1**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొమరోలు మాజీ జెడ్పిటిసి సభ్యులు, వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తమ కుటుంబానికి తీరని లోటు అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు మండలం గోపానిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,కొమరోలు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటి సభ్యులు వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి ఈనెల 1వ తేదీ గురువారం ఉదయం గోపానిపల్లిలోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. వీర రాఘవరెడ్డి ముత్తుముల సోదరులకు మేనమామ .దీనితో వీరం రెడ్డి మృతితో వీరం రెడ్డి, ముత్తుముల కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి అల్లుడు కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి గురువారం ఉదయం నుంచి వీర రాఘవరెడ్డి నివాసంలోనే ఉంటూ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి మృతి చెందినట్లుగా సమాచారం అందుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,ఆయన సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, పలువురు టిడిపి నేతలు కార్యకర్తలతో కలిసి గురువారం సాయంత్రం గోపాని పల్లి గ్రామానికి చేరుకున్నారు. వీర రాఘవరెడ్డి మృతి చెందిన సంఘటనపై వివరాలను తమ సోదరులు సంజీవరెడ్డితో అడిగి తెలుసుకొని ఆవేదన, విచారం వ్యక్తం చేశారు. వీర రాఘవరెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. వీర రాఘవరెడ్డి తమకు సలహాదారుగా ఉండే వారని, తాను ఎమ్మెల్యేగా రెండు విజయం సాధించేందుకు, వీర రాఘవరెడ్డి చేసిన కృషి, చేసిన సూచనలు సలహాలు మరువరానివని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తమ కుటుంబానికి తీరని లోటు అని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఆయన సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి ,సంజీవరెడ్డి పేర్కొన్నారు. అనంతరం వీర రాఘవరెడ్డి కుటుంబ సభ్యులను వారు ఓదార్చి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అక్కడి చేరుకున్న దేశం పార్టీ నేతలు కార్యకర్తలకు, వీర రాఘవరెడ్డి పార్టీకి చేసిన కృషిని, తమ కుటుంబానికి సలహాదారుగా ఉంటూ చేసిన సహాయ సహకారాలను వివరించారు. వీర రాఘవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబం ఈ దుఃఖ సాగరం నుంచి త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా ముత్తుముల సోదరులు తెలిపారు. ఆ కార్యక్రమంలో వీరం రెడ్డి శంకర్ రెడ్డి ,,శ్రీనివాసరెడ్డి, తోపాటు పలువురు కుటుంబ సభ్యులు ,టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, జనవరి 1**

ఐక్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, కందుకూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామా కొండపనాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం మాధవరావు , సతీష్, పొన్నలూరు అధ్యక్షులు ఉన్నం వెంకటరావు, నాయకులు జి. రామకృష్ణ, కాట్రగడ్డ శ్రీను, గొర్రెపాటి మధు, మక్కెన రమేష్ , రావెళ్ళ సుధాకర్, ఎం. కోటేశ్వరరావు, పొన్నగంటి వెంకటేశ్వర్లు, వలేటి రవి , కూరపాటి రమేష్ , ఎం. సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## నూతన ఎస్ఐ గా పి. సత్యనారాయణ

# బాధ్యతలు స్వీకరణ




**పొన్నలూరు, ఎన్ పవర్ జనవరి 1**

పొన్నలూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ గా పి. సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ కె. అనూక్ పామూరు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.

# ఎమ్మెల్యే ఇంటూరికు కృతజ్ఞతలు తెలిపిన ఉన్నం కొండలరావు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 1**

పట్టణంలోని అన్న క్యాంటీన్ చైర్మన్ గా 25 వా వార్డ్ టిడిపి నాయకులు ఉన్నం కొండలరావును నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉన్నం కొండలరావు, గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్ర వాతావరణం ఉండేలా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని కొండలరా వుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ కమిటీ సభ్యులు కాకుమాని ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రకాశం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 1**

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలిసిన సందర్భంగా, కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

# అనాదలను అన్నార్తులను అందరు ఆదుకోవాలి

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 1**

సమాజంలో అన్నార్తులుగా,అనాధలుగా మనుగడ సాగిస్తున్న మన సాటి మనుషులకు మానవతదృక్పథంతో ఆదుకోవాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర యూత్ నాయకులు నాగేంద్ర అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సంజో ఆశ్రమంలో దివ్యాంగులకు పాలు పండ్లు, బ్రేడ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా బొందలపాటి నాగేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని టీడీపీకి యర్రగొండపాలెంలో చిరునామాగా నిలిచిన డాక్టర్ మన్నే రవీంద్ర నాయకత్వంలో తాము పనిచేస్తామని అన్నారు అనంతరం సంజో దివ్యాంగుల కేంద్రంలో వారికి బ్రేడ్లు, పండ్లు, పాలు పంపిణి చేసారు .టీడీపీ ఆవిర్బావం నుండి పార్టీకోసం శ్రమిస్తున్నా మన్నే రవీంద్ర వెంటే తమ పయనమని అన్నారు. ఈ కార్యక్రమంలొ బొందలపాటి సాయి హర్ష, నాగరాజు, ఆది, అడిపి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### బుర్రా కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు
### నియోజకవర్గ నలుమూలల నుండి భారీగా బుర్రా అభిమానులు
### నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బుర్రా మధుసూదన్ యాదవ్
### వేలాది మందికి నూతన సంవత్సర సందర్భంగా అన్నదానం చేసిన బుర్రా -బుర్రా కు గజమాల వేసిన మద్దసాని నవీన్







**కందుకూరు పెన్ పవర్ జనవరి 1:**

కందుకూరు నియోజకవర్గం లోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ప్రతి గ్రామము నుండి స్వచ్ఛందంగా తరలివచ్చి బుర్రా మధుసూదన్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దృశ్యాలవాతో సన్మానం చేస్తూ పూల గుత్తులను అందిస్తూ మిఠాయిలు పంచుకుంటూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. మధుసూదన్ యాదవ్ కు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మద్దసాని నవీన్ కృష్ణ యాదవ్ భారీ గజమాల ను వేశారు. ముందుగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఈ నూతన సంవత్సర శుభములు, వెలుగులు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో నిండాలని ఆకాంక్షిస్తున్నానని



ప్రజలందరూ నూతన సంవత్సరములో ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలతోటి సుఖసంతోషాలతోటి జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ నూతన సంవత్సర కేకును వైయస్సార్ కుటుంబ సభ్యుల సమక్షంలో కట్ చేసి విచ్చేసిన సభ్యులందరికీ పంపిణీ చేయించారు. నియోజకవర్గంలో నలుమూలల నుండి తనకు శుభాకాంక్షలు తెలియజేయటానికి విచ్చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులకు బుర్రా మధుసూదన్ యాదవ్ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రేమపూర్వకంగా ఆహ్వానించి నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రేమవిందు అందరితో పంచుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్లు ఈదర రమేష్, షేక్ రఫీ, వెంకటేశ్వర రెడ్డి, అనుమోలు లక్ష్మీనరసింహం, కాపులూరి కృష్ణ, పోతురాజు, వైకాపా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, అమ్మనబ్రోలు వెంగళరావు, ఉప్పుటూరి మురళి, అప్పనబోయిన రాజేష్, బిల్లా రమణయ్య, గంగిరెడ్డి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, యడ్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి, పాటి రమేష్, కొండలరావు, ముప్పవరపు కిషోర్, పల్నాటి చెన్నయ్య,గేరా మనోహర్, ప్రసన్న కుమార్, నక్కా విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కందుకూరు 132కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు -ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అన్నీ గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా
### అనివార్య కారణాలవల్ల అంతరాయం ఏర్పడితే ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి



**కందుకూరు పెన్ పవర్, జనవరి 1:**

కందుకూరు 132/33 కెవీ సబ్ స్టేషన్ పరిధిలో నేడు అనగా 2వ తేదీ శుక్రవారం 33కేవీ నర్సింగోలు ఫీడర్ బ్రేకర్ రీప్లేస్మెంట్ పనుల కారణంగా 33కెవీ బస్ కు విద్యుత్ సరఫరా ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ/మెయింటినెన్స్ శోభారాణి గురువారం తెలిపారు. దీని కారణంగా 132కెవి కందుకూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నీ 33కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుండగా, వాటికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకొని ఉన్నారు. 33కేవీ నర్సింగోలు, సింగరాయకొండ ఫీడర్లకు 132 కెవి టంగుటూరు నుండి, అదేవిధంగా 33కెవి గుడ్లూరు, పొన్నలూరు, పోకూరు, కందుకూరు టౌన్, రూరల్ ఫీడర్లకు 132 కెవి లింగసముద్రం నుండి ప్రత్యామ్నాయంగా కరెంటు ఇవ్వనున్నారు. దీనితో ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందనుంది. ఏదేని అత్యవసర కారణాలతో ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్ లలో బ్రేక్ డౌన్ లు జరిగి సరఫరాకు అంతరాయం ఏర్పడితే ప్రజలు విషయాన్ని గమనించి విద్యుత్ వారికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తుల అనంతరం 132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నీ 33 కేవీ ఫీడర్లకు యధావిధిగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడునని ఏఈ/మెయింటినెన్స్ తెలియజేశారు.

# దారం మాల్యాద్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు

**కందుకూరు పెన్ పవర్, జనవరి 1**

జనసేన పార్టీ కందుకూరు నియోజకవర్గ నాయకుడు, కాంట్రాక్టర్ దారం మాల్యాద్రి పుట్టినరోజు వేడుకలను వారి మిత్రులు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసిన మాల్యాద్రి కి మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి ఎన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకాంబరం విశ్వనాథం, దారం రాఘవ, దారం మహేష్, పందికొండయ్య, సాయి, గోపి, గౌతమ్, దారం రామయ్య శ్రీహరి నాయుడు తదితరులున్నారు.



# అంకమ్మ తల్లి ఆలయంలో బుర్రా ప్రత్యేక పూజలు







**కందుకూరు పెన్ పవర్ జనవరి 1**

గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ఈదర రమేష్, గంగిరెడ్డి, ఉప్పుటూరి నాగేశ్వరరావు, అప్పనబోయిన రాజేష్, ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ, రావులకొల్లు బ్రహ్మానందం, ప్రసన్న కమార్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దేవకిని సన్మానించిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూటి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 1**

నూతన సంవత్సర వేడుకలో పురస్కరించుకొని వాసవి సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షులు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, రాష్ట్ర జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లును గురువారం దేవకి వెంకటేశ్వర్లు నివాస గృహంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూడి వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు చక్కా వెంకట చెన్నా బసవేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లవేళలా ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఆయన అన్నారు. దేవకిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొలిపర్తి మారుతి, మామిడి రమేష్, కొప్పరపు సత్యాలు, ఒలేటి చిన్న, వెలుగూరి చంద్ర, చలువాది బాబు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# వెన్నా నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### వేలాదిమందితో కిటకిటలాడిన ఆయన నివాస ప్రాంగణం
### వెన్నాకు శుభాకాంక్షలు తేలిన వివిధ వర్గాల ప్రజలు





**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి1**

స్థానిక వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెన్న హనుమారెడ్డి నివాసంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఆయనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైయస్సార్ సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పాలు - అరటిపండు కలిపి తింటే ఏమవుతుంది?

**హైదరాబాద్ పెన్ పవర్:** పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. అరటిపండు ఎంతో శక్తినిస్తుంది.. కానీ ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిదేనా..? చాలా మంది కలిపి తింటుంటారు. కానీ ఇది హానికరం అని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు ఈ సూపర్ ఫుడ్ కాంబినేషన్ మీ జీర్ణవ్యవస్థను ఎలా దెబ్బతీస్తుంది? మనలో చాలా మందికి భోజనం తర్వాత అరటిపండు తినే అలవాటు ఉంటుంది. మరికొందరైతే బరువు పెరగడానికనో లేదా రుచి కోసమో బనానా మిల్క్‌షేక్‌లను ఇష్టంగా తాగుతుంటారు. పాలలో కాల్షియం, ప్రోటీన్ ఉంటే.. అరటిపండులో పొటాషియం, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. విడివిడిగా ఇవి ఎంతో మేలు చేసినప్పటికీ, వీటిని కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా? ఆయుర్వేదం దీనిపై ఏమంటోంది? ఆయుర్వేదం ప్రకారం.. మనం తినే ఆహారాల మధ్య సమతుల్యత ఉండాలి. పాలు బరువైనవి, చల్లదనాన్ని ఇచ్చేవి. అరటిపండు తేలికగా అనిపించినా, జీర్ణం కావడానికి పట్టే సమయం పాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. ఈ రెండింటి జీర్ణక్రియ రేటు వేర్వేరుగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. పాలు, అరటిపండు కలిపి తీసుకున్నప్పుడు అవి కడుపులో పూర్తిగా జీర్ణం కాక కిణ్వ ప్రక్రియకు గురవుతాయి. దీనివల్ల..కడుపులో ఆమ్లత్వం పెరిగి అసిడిటీకి దారితీస్తుంది. అసంపూర్ణ జీర్ణక్రియ వల్ల శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలజీర్తి వంటి సమస్యలు తలెత్తుతాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పాలు, అరటిపండు రెండూ శరీరంలో కఫం పెంచే స్వభావం కలవి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల సైనస్ వాపు, జలుబు, శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు పెరిగే అవకాశం ఉంది. శరీరంలో పేరుకుపోయిన ఈ ఆమ్లత్వం చర్మంపై కూడా ప్రభావం చూపి చర్మ వ్యాధులకు



దారితీయవచ్చు. మీ జీర్ణవ్యవస్థ చాలా బలంగా ఉంటే ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల తక్షణమే పెద్ద సమస్యలు రాకపోవచ్చు. కానీ తరచుగా ఇలా తీసుకోవడం దీర్ఘకాలంలో అనారోగ్యానికి దారితీస్తుంది. బరువు పెరగాలనుకునే వారు లేదా మిల్క్‌షేక్ ఇష్టపడే వారు వీటిని కలిపి తీసుకునేటప్పుడు కొద్దిగా యాలకులు లేదా శొంఠి పొడిని చేర్చుకోవడం వల్ల దోషాలు తగ్గుతాయని కొందరు సూచిస్తుంటారు. అరటిపండు తిన్న తర్వాత కనీసం 20 నుండి 30 నిమిషాల గ్యాప్ ఇచ్చి పాలు తాగడం ఉత్తమమైన పద్ధతి. రుచి కంటే ఆరోగ్యం ముఖ్యం అని గుర్తించండి.

# ఒత్తిడిని చిత్తు చేసే సూపర్ మంత్రం




**హైదరాబాద్ పెన్ పవర్:** మానసిక, శారీరక ఆరోగ్యానికి ధ్యానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని సైకాలజిస్టులు చెబుతున్నారు. ఒక నిర్దిష్ట సమయం, నిర్దిష్ట ప్రశాంత ప్రదేశంలో చేస్తే ఇంకా మంచిది. ప్రాణాయామం సంబంధిత గురువుల నుంచి సూచనలు తీసుకుని చేస్తే మంచి ఫలితాలుంటాయి. ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. అనేక ఆరోగ్య, మానసిక సమస్యలకు మన పూర్వీకులైన రుషులు అద్భుతమైన పరిష్కారాలను అందించారు. అందులో ఒకటి ధ్యానం. ధ్యానంలో అనేక రకాలున్నాయి. ఇవన్నీ శరీర, మానసికంగా అనేక ప్రయోజనాలు కలిగిస్తాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం అద్భుతమైన మార్గమని చెప్పవచ్చు. ఈ ధ్యాన ప్రక్రియలో మీరు ప్రస్తుత క్షణంలో లేదా ప్రస్తుత రోజు ఏమీ ఆలోచిస్తున్నారో, అనుభూతి చెందుతున్నారో, అనుభవిస్తున్నారో దాని గురించి ధ్యానం చేస్తాం. ఇది మీ ఆలోచనలపై నియంత్రణను ఇవ్వడంతోపాటు శ్వాస, శరీరాన్ని ఉన్నత స్థితికి తీసుకొస్తుంది. ఇక, అతీంద్రీయ ధ్యానంలో మనస్సు ఒక శబ్దం లేదా మంత్రంపై దృష్టి పెట్టడం ద్వారా లోతైన విశ్రాంతి స్థితిలోకి ప్రవేశిస్తుంది. ఓం లేదా ఇతర మంత్రోచ్చారణలతో ఇలా చేయవచ్చు. దీంతో మానసిక ప్రశాంతతతోపాటు అనేక ప్రయోజనాలున్నాయి. ఈ ధ్యాన్ని మహర్షి మహేశ్ యోగి బోధించారు. ఈ ధ్యానం ద్వారా మనం ప్రపంచంలోని ప్రతీ దానిని ప్రేమించడం ప్రారంభిస్తాం. ఇది మీ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల నుంచి విస్తరిస్తుంది. దీంతో ఆ ప్రపంచం మిమ్మల్ని కూడా ప్రేమించడం ప్రారంభిస్తుంది. తల నుంచి కాలి వరకు శరీర భాగాలను సునిశితంగా పరిశీలించడం కూడా ఒక రకమైన ధ్యానమే. ఇవి కూడా మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల ఆందోళన, నిరాశ తగ్గుతుందని సైకాలజిస్టులు చెబుతున్నారు.

ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. ధ్యానం సంతోషకరమైన

జీవితాన్ని గడిపేందుకు మీకు సహాయపడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. ధ్యానం ద్వారా శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందని అంటున్నారు. ధ్యానం మెదడు నిర్మాణంలో సానుకూల మార్పులకు కారణమవుతుందని పరిశోధకుడు జెఫ్ వారెన్ వెల్లడించారు. ధ్యానం స్వీయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ధ్యానం చేయడం వల్ల అధిక రక్తపోటును కూడా తగ్గించుకోవచ్చు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2013 నుంచి నిర్వహించిన వివిధ అధ్యయనాలు ఇదే విషయాన్ని తేల్చాయి. క్రమం తప్పకుండా ధ్యానం చేసేవారు వివిధ అనారోగ్య, మానసిక సమస్యల నుంచి బయటపడవచ్చని చెబుతున్నాయి.

# వ్యర్థజలాలతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రోజన్ గ్యాస్ లేదా హైడ్రోజన్ బ్యాటరీల గురించి మనకు తెలిసిందే. ముఖ్యంగా ఈ గ్యాస్‌తో పరిశ్రమల్లో పెట్రోలియం శుద్ధి, లోహాల ట్రీట్‌మెంట్, ఎరువుల (అమ్మోనియా)ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ (వనస్పతి, డాల్డా వంటివి), హైడ్రోక్లోరిక్ యాసిడ్ తయారీకి, అలాగే రాకెట్లలో ఇంధనంగా ఇది ఉపయోగపడుతుంది. ఇక బ్యాటరీల విషయానికి వస్తే వీటిని హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్ అని కూడా పిలుస్తారు. అంటే ఇవి హైడ్రోజన్‌ను ఉపయోగించి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి వీటిని బ్యాటరీలు లేదా గ్యాస్ సిలిండర్ల రూపంలో కార్లు, బస్సులు, ట్రక్కులు, ఫోర్క్‌లిఫ్ట్‌లు వంటి వాహనాల్లో, అలాగే భవనాలు, డేటా సెంటర్లు, బ్యాకప్ జనరేటర్లల్లో, రైళ్లు, డ్రోన్లు, స్పేస్‌క్రాఫ్ట్‌లలో ఉపయోగిస్తారు. అంటే ఇవి క్లీన్ ఎనర్జీకి చాలా ముఖ్యమైనవి. అయితే ప్రస్తుతం హైడ్రోజన్ ఉత్పత్తికి, దాని ఎనర్జీ వినియోగానికి లాంగ్ ప్రెసెస్‌తో పాటు ఖర్చు కూడా బాగానే ఉంటుంది. అయితే ఈ ఎనర్జీని గ్రీన్ ఎనర్జీగా మార్చడం ద్వారా తక్కువ ఎనర్జీని వినియోగించుకోవడంతోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అంటున్నారు. వీరు తక్కువ ఖర్చుతో హైడ్రోజన్ ఎనర్జీని ఎలా సద్వినియోగం చేసుకునే పద్ధతిని కనుగొన్నారు. నిజానికి హైడ్రోజన్ గ్యాస్‌ను 1520లో పారాసెల్సస్ కనుగొన్నప్పటి నుండి, దాని ఇంధన సామర్థ్యాన్ని గుర్తించారు, 1800లలో సర్ విలియం గ్రోవ్ మొదటి హైడ్రోజన్ బ్యాటరీని సృష్టించాడు. నేడు హైడ్రోజన్ విండ్ అండ్ సోలార్ ఎనర్జీకి ముఖ్యమైన సహాయకంగా పరిగణించబడుతోంది. ముఖ్యంగా షిప్పింగ్ అండ్ ఏవియేషన్ వంటి రంగాల్లో బ్యాటరీలు భారీగా ఉండటం



వల్ల ప్రాక్టికల్‌గా కొంత ఇబ్బందిగా ఉంటుంది. అయితే రెన్యూవబుల్ ఎనర్జీతో తయారు చేసే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఖరీదైనది ఎందుకంటే దీనిని అత్యంత శుద్ధమైన నీరు అవసరం. పైగా ఫాసిల్ ఫ్యూయల్స్ నుండి తయారు చేసే గ్రే లేదా బ్లూ హైడ్రోజన్ కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలోని శాస్త్రవేత్తలు తమ కొత్త అధ్యయనంలో ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో యాసిడిఫై చేసి ఎలక్ట్రోలిసిస్‌లో ఉపయోగించవచ్చని కనుగొన్నారు. ఇది సాధారణంగా మినరల్ బిల్డప్ వల్ల ఎక్విప్‌మెంట్ డిగ్రేడ్ అవ్వకుండా చేస్తుంది. ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో ఉపయోగించే ప్రాసెస్‌లో భాగంగా ఆధునిక ఏఐ సాంకేతికతను, చాట్ బాట్లను ఉపయోగించి ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ వాటర్ ఎలక్ట్రోలైజర్‌లో పరీక్షలు చేసి, కాల్షియం అండ్ మెగ్నీషియం ఐయాన్‌లు మెంబ్రేన్‌ను బ్లాక్ చేస్తాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. కానీ యాసిడ్ బఫర్ ద్వారా ప్రోటాన్‌లు ఇతర అయాన్‌లను అధిగమించి, కండక్టివిటీని నిర్వహిస్తాయి. ఈ టెక్నిక్ ఎలక్ట్రోలైజర్ స్టెబిలిటీని 8 గంటల నుండి 300 గంటలకు పెంచింది. ఉత్పత్తి ఖర్చులను దాదాపు సగానికి తగ్గించింది. అంటే వాటర్ ట్రీట్‌మెంట్ ఖర్చులో 47% తగ్గుదల కనిపించింవది. ఎనర్జీ ఉపయోగాన్ని 62% తగ్గించింది. యాసిడ్ సిస్టమ్‌లో పూర్తిగా రీసైకిల్ అవుతుంది. వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు దాదాపు ప్రతీ పట్టణంలో ఉంటాయి కాబట్టి ఈ అప్రోచ్ హైడ్రోజన్ ఉత్పత్తికి నీటి కొరత లేకుండా చేస్తుంది.

## థైరాయిడ్ రోగులు ఈ పదార్థాలను పక్కన పెట్టండి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుత కాలంలో థైరాయిడ్ సమస్య అనేది చాలామందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్య. తప్పుడు జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి, పోషకాహార లోపం వల్ల ఈ గ్రంథి పనితీరు దెబ్బతింటోంది. థైరాయిడ్ హార్మోన్లు మన శరీర జీవక్రియలను నియంత్రిస్తాయి.. కాబట్టి మనం తినే ఆహారంలో చిన్న పొరపాటు జరిగినా అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నప్పుడు కేవలం మందులు వాడితే సరిపోదు.. ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. కొందరు ఆరోగ్యకరమని భావించి తినే కూరగాయలు కూడా థైరాయిడ్ ఉన్నవారికి హాని కలిగించవచ్చు. బరువు పెరగకుండా ఉండాలన్నా, హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా మీరు కొన్ని పదార్థాలకు దూరంగా ఉండటం తప్పనిసరి. మెడ భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి విడుదల చేసే ౹3, ౹4 హార్మోన్లు మన శరీర శక్తిని, బరువును నియంత్రిస్తాయి. ఈ గ్రంథి పనితీరులో తేడా వస్తే హైపోథైరాయిడిజం (తక్కువ హార్మోన్లు) లేదా హైపర్ థైరాయిడిజం (ఎక్కువ హార్మోన్లు) వంటి సమస్యలు వస్తాయి. ఈ రెండు పరిస్థితుల్లోనూ ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. రెడ్ మీట్: థైరాయిడ్ రోగులు రెడ్ మీట్‌కు దూరంగా ఉండటం మంచిది. దీనిలోని కొలెస్ట్రాల్, శాచురేటెడ్ ఫ్యాట్స్ వల్ల బరువు వేగంగా పెరుగుతారు. ఇప్పటికే థైరాయిడ్ వల్ల బరువు పెరిగే సమస్య ఉన్నవారికి ఇది మరింత ఇబ్బంది కలిగిస్తుంది. జంక్ ఫుడ్: నూనెలో వేయించిన పదార్థాలు, అతిగా కారం ఉన్న జంక్ ఫుడ్స్ హార్మోన్ల అసమతుల్యతను పెంచుతాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి కారణమవుతాయి. గ్లూటెన్ ఆహారాలు: గోధుమలు, మైదా, ఓట్స్‌లో ఉండే గ్లూటెన్ వల్ల థైరాయిడ్ రోగుల్లో రక్తపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. వీటి వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించడం శ్రేయస్కరం. కెఫిన్ – ఆల్కహాల్: అధికంగా టీ, కాఫీలు తాగడం లేదా మద్యం సేవించడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు మందగిస్తుంది. అంతేకాకుండా మీరు వాడే మందుల ప్రభావాన్ని కూడా ఇవి తగ్గిస్తాయి. కొన్ని కూరగాయలు – సోయా: క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి వంటి కూరగాయలు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో ఆటంకం కలిగిస్తాయి. అలాగే సోయా ఉత్పత్తులు కూడా హార్మోన్ల ప్రక్రియపై ప్రభావం చూపుతాయి. డాక్టర్ సలహా లేకుండా వీటిని ఆహారంలో చేర్చుకోకపోవడం ఉత్తమం.

## శిశువుల ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి



**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు తీసుకునే చిన్నపాటి అజాగ్రత్తలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఏడాదిలోపు వయసున్న పిల్లలకు తేనెను తినిపించడం అస్సలు మంచిది కాదు. తేనెలో ఉండే క్లోస్ట్రిడియం బొట్యులిజం అనే బ్యాక్టీరియా వల్ల శిశువులకు ‘బొట్యులిజం’ అనే ప్రమాదకరమైన వ్యాధి వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల పిల్లల్లో చూపు మందగించడం, విపరీతమైన అలసట, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి, ఇది వారి ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాల విషయంలో కూడా తగిన జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరం. పాశ్చరైజేషన్ చేయని పాలు, అపరిశుభ్రమైన జ్యూసులు మరియు పచ్చి పాలు కలిసిన పెరుగులో ‘ఈ.కొలి’ వంటి బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. ఇవి పిల్లల జీర్ణవ్యవస్థను దెబ్బతీసి తీవ్రమైన విరేచనాలు, కడుపునొప్పి మరియు వాంతులకు కారణమవుతాయి. దీనివల్ల శిశువులు త్వరగా శక్తిని కోల్పోవడమే కాకుండా, ఊహించని విధంగా బరువు తగ్గిపోయి శారీరకంగా బలహీనపడతారు. పిల్లలకు చిన్నతనం నుండే రుచులను అలవాటు చేసే క్రమంలో ఉప్పు, చక్కెరలను అధికంగా వాడకూడదని వైద్యులు సూచిస్తున్నారు. అతిగా స్వీట్లు ఇవ్వడం వల్ల చిన్నారుల్లో ఊబకాయం పెరగడమే కాకుండా, భవిష్యత్తులో దంత సమస్యలు మరియు మధుమేహం వచ్చే ముప్పు ఉంటుంది. అలాగే ఉప్పు ఎక్కువగా ఇవ్వడం వల్ల వారి లేత మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఏడాది లోపు పిల్లల ఆహారంలో ఉప్పు, చక్కెరలను వీలైనంత వరకు పరిమితం చేయడం లేదా పూర్తిగా నివారించడం ఉత్తమం. చిన్నారులకు ఘనాహారం అలవాటు చేసేటప్పుడు పీచు పదార్థాలు, విటమిన్లు ఎక్కువగా ఉండే సహజ ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు, నిల్వ ఉంచిన జ్యూసుల కంటే ఇంట్లో తయారు చేసిన తాజా ఆహారం ఎంతో సురక్షితం. ప్రతిరోజూ ఆహారం ఇచ్చే ముందు చేతులను శుభ్రంగా కడగడం మరియు పాత్రలను వేడి నీటితో శుభ్రం చేయడం వల్ల ఇన్ఫెక్షన్ల భయం ఉండదు. పిల్లల ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులు నిరంతరం అవగాహన కలిగి ఉండటం వల్ల వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చు.

## బరువు తగ్గాలని డైట్ చేస్తున్నారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** బరువు తగ్గాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. కానీ చాలామంది త్వరగా తగ్గాలనే ఆత్రంలో శరీరాన్ని శిక్షిస్తారు. రోజుకు 500–1000 క్యాలరీలు తినడం, జిమ్‌లో చచ్చేలా వర్కౌట్, రాత్రిపూట ఆకలితో కళ్లు పడుకోవడం.. ఇవన్నీ మొదట్లో ఫలితాలు చూపిస్తాయి. బరువు తగ్గాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. కానీ చాలామంది త్వరగా తగ్గాలనే ఆత్రంలో శరీరాన్ని శిక్షిస్తారు. రోజుకు 500–1000 క్యాలరీలు తినడం, జిమ్‌లో చచ్చేలా వర్కౌట్, రాత్రిపూట ఆకలితో కళ్లు పడుకోవడం.. ఇవన్నీ మొదట్లో ఫలితాలు చూపిస్తాయి. కానీ చివరికి అలసట, కోపం, హార్మోన్ల గందరగోళం, మళ్లీ బరువు పెరగడం తప్ప శాశ్వత ఫలితం కనిపించదు. క్యాలరీ డెఫిసిట్ పేరుతో చాలా మంది క్రాష్ డైట్ చేస్తున్నారు తప్ప, ఆరోగ్యకరమైన డెఫిసిట్‌లో లేరు. కొవ్వు తగ్గడానికి అతి ముఖ్యమైన శాస్త్రీయ పద్ధతి క్యాలరీ డెఫిసిట్.ఒక వ్యక్తి శరీరం రోజులో ఖర్చు చేసే క్యాలరీల కంటే తక్కువ క్యాలరీలు ఆహారం ద్వారా తీసుకుంటే, శరీరం నిల్వ ఉన్న కొవ్వును శక్తి కోసం వినియోగించుకుంటుంది. దీన్నే క్యాలరీ డెఫిసిట్ అంటారు. అయితే, ఈ డెఫిసిట్ ఆరోగ్యకరంగా, స్థిరంగా ఉండాలి. లేదంటే శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. శరీర బరువు వారానికి 0.4 నుంచి 0.9 కేజీల మధ్య తగ్గితే మంచిదే. రోజుకూ1 కేజీ హెచ్చుతగ్గులు వచ్చినా భయపడాల్సిన పని లేదు. నీరు, గ్లైకోజెన్, మలినాల వల్ల వస్తాయి. 3–4 వారాల తర్వాత కూడా ఇదే క్రమంలో బరువు తగ్గితే మీరు పాటించే డైట్? సరైనదే. మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య 3–4 గంటలకు సమయంలో కడుపులో ఆకలి తెలుస్తుంది. ఇది సహజం, అలా జరిగితే శరీరం నిల్వ ఉన్న కొవ్వును వాడుతోందని సంకేతం. కానీ చేతులు వణుకడం, తలతిరగడం, చిరాకు, లేదా ఏదైనా తినకపోతే చచ్చిపోతాను అనిపిస్తే డెఫిసిట్ చాలా ఎక్కువైందని అర్థం. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆఫీసు పని, వ్యాయామం, పిల్లలతో ఆటలు అన్నీ సాఫీగా చేయగలగాలి. మధ్యాహ్నం 3 గంటలకే కళ్లు మూసుకుపోతున్నాయి అనిపిస్తే కార్బ్స్ లేదా శరీరానికి క్యాలరీలు తక్కువయ్యాయని గ్రహించాలి. శరీర బరువులో 5–10 తేడా కనిపింవచ్చు, కానీ 3–4 వారాల్లోనే మళ్లీ పైకి వెళ్లాలి. ఒక్కసారిగా 20–30 బలం తగ్గితే కావాల్సిన దానికంటే తక్కువ తింటున్నారు అని గ్రహించాలి.

# న్యూజిలాండ్ తో వన్డే సిరీస్.. ఈ ఐదుగురు జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తారా.?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా న్యూ ఇయర్ లో న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ కు రెడీ అవుతోంది. ఇందులో భాగంగా జనవరి 11న గుజరాత్ వడోదరలోని కోటంబి స్టేడియంలో న్యూజిలాండ్‌తో మొదటి వన్డే ఆడనుంది. ఈ సిరీస్ కోసం జనవరి 3న బీసీసీఐ సెలెక్టర్లు ఈ న్యూ ఇయర్ లో తొలి హోమ్ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించనున్నారు.

అయితే ఈ వన్డే సిరీస్ లోకి కీలక టీమిండియా కీలక ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఐదుగురి ఆటగాళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో శుభ్ మన్ గిల్, మహమ్మద్ షమీ,అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్,మహ్మద్ సిరాజ్ వీళ్లు జట్టులోకి వచ్చే అవకాశాలున్నట్లు క్రికెటర్ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. న్యూజిలాండ్ సిరీస్ సమయంలో శుభ్‌మన్ గిల్ భారత్ తరఫున వన్డే రీ ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. మెడ గాయం కారణంగా నవంబర్– డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి వన్డే సిరీస్‌కు గిల్ దూరమయ్యాడు. శుభ్ మన్ అక్టోబర్ 4, 2025న టీమిండియాకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ సిరీస్ కు కూడా కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. మహమ్మద్ షమీ కూడా చివరిసారిగా మార్చి 9న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ సందర్భంగా మెన్ ఇన్ బ్లూ తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. వన్డే ప్రపంచ కప్ చరిత్రలో భారత తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అయిన షమీ– .. ఇప్పటివరకు ఆడిన 108 వన్డేల్లో 206 వికెట్లు తీశాడు.అక్షర్ పటేల్ కు 2025లో జరిగిన దక్షిణాఫ్రికా సిరీస్‌కు జట్టులో చోటు దక్కలేదు. ఈ సారి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేసే అవకాశం ఉంది .వన్డేల్లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న అక్షర్, స్వదేశీ సిరీస్ కోసం వాషింగ్టన్ సుందర్ స్థానంలో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇక మరో యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ రెండు సంవత్సరాల తర్వాత భారత్ తరపున వన్డే రీ ఎంట్రీ చేయబోతున్నట్లు సమాచారం.ఇషాన్ చివరిసారిగా అక్టోబర్ 11, 2023న ఢిల్లీలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ తరఫున ఆడాడు. రిషబ్ పంత్ స్థానంలో భారత జట్టు రెండవ వికెట్ కీపర్–బ్యాటర్‌గా అతను బరిలోకి దిగే అవకాశం ఉంది.న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను కూడా తీసుకునే అవకాశం ఉంది.సిరాజ్ చివరిసారిగా 2025 అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచ్ ఆడాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన స్వదేశీ సిరీస్‌కు అతన్ని పక్కన పెట్టారు.

# మెగా గేమ్స్ జోష్.. వరల్డ్ కప్స్ కిక్.. కిక్కిరిసిన స్పోర్టింగ్ ఈవెంట్లతో 2026 రెడీ !



**హైదరాబాద్ పెన్ పవర్:** మన జనం మెచ్చిన క్రికెట్‌లో వన్డే వరల్డ్ కప్, చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లు అందిస్తూ.. మరెన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షిగా నిలిచిన 2025 ముగిసింది. ప్రపంచ క్రీడా యవనికపై ఇండియా మళ్లీ తనదైన ముద్ర వేసేందుకు ఇంకో ఏడాది సిద్ధమైంది. 2025 విజయాల స్ఫూర్తితో 2026లో ముచ్చటగా మూడు క్రికెట్ వరల్డ్ కప్‌లు, మల్టీ స్పోర్టింగ్ ఈవెంట్స్ కామన్వెల్త్, ఆసియా గేమ్స్ సంగ్రామం.. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించే కీలక ఘట్టాలతో కొత్త స్పోర్ట్స్ క్యాలెండర్ కిక్కిరిసిపోయింది. వీటికి తోడు ఫిఫా వరల్డ్ కప్ సాకర్ ఫ్యాన్స్‌కు కిక్ ఇవ్వనుంది. క్రికెట్ గ్రౌండ్ నుంచి చెస్ బోర్డు వరకు, అథ్లెటిక్స్ ట్రాక్ నుంచి హాకీ టర్ఫ్ వరకు మన క్రీడాకారులు అగ్నిపరీక్షను ఎదుర్కోబోతుండగా.. ఈ ఏడాది జరిగే ముఖ్యమైన స్పోర్టింగ్ ఈవెంట్లపై ఓ లుక్కేద్దాం.

## క్రికెట్ వరల్డ్ కప్స్ తీన్ మార్

ఈ ఏడాది ఆరంభమే క్రికెట్ అభిమానులకు పండుగలా ఉండబోతోంది. తొలి మూడు నెలల్లోనే రెండు సహా మొత్తంగా మూడు వరల్డ్ కప్స్ క్రికెట్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించనున్నాయి. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే , నమీబియా వేదికగా అండర్ 19 వన్డే వరల్డ్ కప్ జరగనుంది. వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే వంటి యువ సంచలనాలు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అసలైన కిక్ ఫిబ్రవరిలో షురూ అవుతుంది. స్వదేశంలో ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని ఇండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది. శ్రీలంక కూడా ఆతిథ్యం ఇస్తున్న టోర్నీలో టీమిండియా టైటిల్‌ను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. జూన్‌లో ఇంగ్లండ్ వేదికగా జరిగే విమెన్స్ టీ20 వరల్డ్ కప్ లో హర్మన్‌ప్రీత్ సేన మరో కప్‌ను ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోంది. గతేడాది వన్డే వరల్డ్ కప్ గెలిచిన ఊపులో ఉన్న అమ్మాయిల జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక విమెన్స్ ప్రీమియర్ లీగ్ హంగామా జనవరి 9 నుంచే మొదలవనుండగా.. సమ్మర్ క్రికెట్ కార్నివాల్ ఐపీఎల్ మార్చి 26న మొదలై మే 31 వరకు సందడి చేయనుంది.

అండర్–19 వన్డే వరల్డ్ కప్
(జనవరి 15 – ఫిబ్రవరి 6
జింబాబ్వే, నమీబియా)

మెన్స్ టీ20 వరల్డ్ కప్
(ఫిబ్రవరి 7– మార్చి 8
ఇండియా, శ్రీలంక)

విమెన్స్ టీ20 వరల్డ్ కప్
(జూన్ 12–జులై 5: ఇంగ్లండ్)

కళ తప్పిన కామన్వెల్త్ గేమ్స్..
**(జూలై 23– ఆగస్టు 2: గ్లాస్గో)**

ఈ ఏడాది రెండు మెగా కాంటినెంటల్ ఈవెంట్లకు వేదిక కానుంది. అందులో మొదటి కామన్వెల్త్ గేమ్స్. జులై 23 నుంచి ఆగస్టు 2 వరకు గ్లాస్గోలో పోటీలు జరుగుతాయి. గతంతో పోలిస్తే అతి తక్కువ క్రీడలు ఉండటంతో ఈసారి కామన్వెల్త్ కళ తప్పింది. బడ్జెట్ కారణాల రీత్యా షూటింగ్, రెజ్లింగ్ వంటి క్రీడలను తొలగించడంతో ఇండియాకు నిరాశ కలిగించే విషయమే అయినా, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో పతకాలు సాధించాలని మన అథ్లెట్లు చూస్తున్నారు.

అగ్రరాజ్యంలో సాకర్ మహా సంగ్రామం
**ఫిఫా వరల్డ్ కప్ ( జూన్ 11–జులై 19:**
అమెరికా, కెనడా, మెక్సికో)

నాలుగేండ్లకోసారి సాకర్ అభిమానులను ఉర్రూతలూగించే ఫిపా వరల్డ్ కప్ కు ఈసారి అగ్రరాజ్యం అమెరికా ఆతిథ్యం ఇవ్వనుండటం మరింత స్పెషల్‌గా మారింది.. యూఎస్‌ఏతో పాటు కెనడా, మెక్సికోలోని 16 సిటీల్లో జరిగే మెగా టోర్నీలో ప్రపంచంలోని 48 అత్యుత్తమ జట్లు తలపడనున్నాయి.

## ఆసియా గేమ్స్‌పై అంచనాలు
**(సెప్టెంబర్ 19– అక్టోబర్: జపాన్)**

కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన వెంటనే ఆసియా గేమ్స్‌పై ఇండియా ఫోకస్ పెట్టనుంది. ఈ పోటీలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచి–నాగోయాలో జరగనున్నాయి. ఈ గేమ్స్ 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించడానికి అత్యంత కీలకం కానున్నాయి. హాకీలో స్వర్ణం గెలిచిన జట్టు నేరుగా లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తుంది.

## కాండిడేట్స్ చెస్ (మార్చి 28–ఏప్రిల్16: సైప్రస్)

ప్రస్తుతం వరల్డ్ చాంపియన్‌గా ఉన్న గుకేశ్‌కు సవాలు విసిరే వారిని క్యాండిడేట్స్ టోర్నీ నిర్ణయిస్తుంది. ఇండియా నుంచి ఓపెన్‌లో ప్రజ్ఞానంద, విమెన్స్‌లో వైశాలి, కోనేరు హంపి ఇందులో పాల్గొంటారు. సెప్టెంబర్ లో తాష్కెంట్ వేదికగా చెస్ ఒలింపియాడ్ (46వ ఎడిషన్), డిసెంబర్‌లో వరల్డ్ చాంపియన్‌షిప్ కూడా చెస్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాయి.

## హాకీ వరల్డ్ కప్

ఆగస్టు 14 –30: బెల్జియం, నెదర్లాండ్స్

మెన్స్, విమెన్స్ హాకీ వరల్డ్ కప్ బెల్జియం, నెదర్లాండ్స్‌లో జరుగుతుంది. ఆసియా కప్ గెలిచి ఇప్పటికే ఈ టోర్నీకి అర్హత సాధించిన ఇండియా మెన్స్ జట్టుతో పాటు, మార్చిలో జరిగే క్వాలిఫయర్స్ ద్వారా విమెన్స్ జట్టు కూడా బెర్త్ ఖరారు చేసుకోవాలని చూస్తోంది.

## వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

(ఆగస్టు 17 23: న్యూఢిల్లీ)

ప్రతిష్టాత్మక వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌కు ఇండియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఆగస్టు 17 నుంచి 23 వరకు న్యూఢిల్లీలో ఈ టోర్నీ జరుగుతుంది. సొంతగడ్డపై మన షట్లర్లు సత్తా చాటే అవకాశం ఉంది.



సొగసైన చీర ఫొటోషూట్ లో బాంధవి శ్రీధర్ స్టన్స్

# పర్సనల్ ర్యాంకింగ్స్‌లో టాప్ బెస్ట్ మూవీస్ ఇవే!



2025 ముగిసింది.. కొత్త ఏడాదిలోకి ప్రవేస్తున్నాం. ఈ ఏడాది చాలా వరకు క్రేజీ సినిమాలు, భారీ బడ్జెట్ మూవీస్‌తో పాటు కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు, బడ్జెట్ చిత్రాలు దేశ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అందులో కొన్ని సూపర్ హిట్‌లుగా నిలిస్తే మరికొన్ని పరాజయాల్ని చవిచూశాయి. ఓవరాల్‌గా అత్యధిక శాతం సినిమాలు నిరాశపరిచినా కొన్ని సినిమాలు మాత్రం హార్ట్ ని టచ్ చేశాయి. భారీ వసూళ్లని రాబట్టి బాక్సాఫీస్ ని షేక్ చేశాయి. వ్యక్తిగత ర్యాంకింగ్స్‌లో టాప్ బెస్ట్ మూవీస్‌గా నిలిచాయి. బాలీవుడ్‌లో జాన్ అబ్రహం, సాదియా ఖతీబ్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ –ది డిప్లొమాట్–. శివం నాయర్ దర్శకత్వం వహించారు. బలవంతపు వివాహం తరువాత పాకిస్థాన్‌లో చిక్కుకున్న భారతీయ మహిళ ఉజ్మా అహ్మద్ జీవిత కథ ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇదొక పొలిటికల్ థ్రిల్లర్ డ్రామా. పాక్‌లో చిక్కుకున్న మహిళ ఉజ్మా అహ్మద్‌ని దౌత్యవేత్త జెపీ సింగ్ ఎలా ఆమెకు అండగా నిలిచాడు. తనని రక్షించి ఎలా ఇండియాకు తిరిగి తీసుకొచ్చాడనే కథతో రూపొందిన సినిమా ఇది. రియల్ లైఫ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. రిషబ్‌శెట్టి కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందిన కన్నడ మూవీ –కాంతార చాప్టర్ 1–.తొలి భాగం సైలెంట్‌గా విడుదలై ఐదు భాషల్లో సంచలనం సృష్టించడం, బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టడంతో ప్రీక్వెల్‌గా వచ్చిన –కాంతార చాప్టర్ 1–పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఫస్ట్ పార్ట్‌కు మించి గ్రాండ్ స్కేల్ మేకింగ్, అబ్బుర పరిచే సన్నివేశాలు, షాకింగ్ క్లైమాక్స్‌తో సినిమా టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. డివోషనల్ టచ్‌తో పీరియాడిక్ ఫీల్‌ని కలిగించడంతో ప్రతీ ఒక్కరు ఈ మూవీని లైక్ చేశారు.స్టోలెన్ హిందీతో రూపొందిన ఓ సర్వైవల్ థ్రిల్లర్. దీనికి కరణ్ తేజ్ పాల్ దర్శకత్వం వహించాడు. అభిషేక్ బెనర్జీ కీలక పాత్రలో నటించాడు. ఇద్దరు సోదరులు చిన్న పిల్లల కిడ్నాప్ వ్యవహారంలో చిక్కుకోవడంతో వారి జీవితాల్లో పెను సవాళ్లు ఎదురవుతాయి. దాని నుంచి వారు ఎలా బయటపడ్డారు అన్నదే ఈ మూవీ అసలు కథ. రియల్ ఇన్సి డెంట్స్‌ని స్ఫూర్తిగా తీసుకుని చేసిన మూవీ ఆసక్తికరమైన మలుపులతో సాగుతూ సగటుప్రేక్షకుడిని వెంటాడుతుంది. ఇదే తరహాలో క్రైమ్ స్టోరీ నేపథ్యంలో సాగే కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన మూవీ –కోర్ట్–. నేచురల్ స్టార్ నాని దీన్ని నిర్మించాడు. శివాజీ, రోహిణి, శుభలేఖ సుధాకర్ మినహా అంతా కొత్త వారితో చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయాన్ని సొంతం చేసుకుంది. ఒక ప్రేమ జంటని విడదీయడం కోసం పోక్సో చట్టంతో అమ్మాయి బంధువు ఆడిన గేమ్ నేపథ్యంలో ఈ సినిమాని ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు. అత్యంత తక్కువ బడ్జెట్‌తో చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 50 కోట్ల మేర వసూళ్లని రాబట్టిందంటే ఏ స్థాయిలో ప్రేక్షకుల్లో అటెన్షన్‌ని క్రియేట్ చేసిందో అర్థం చేసుకోవచ్చు.ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షూట్, చైనీస్ యానిమేషన్ మూవీ నే ఝా 2, హాలీవుడ్ హీరో బ్రాడ్ పీట్ నటించిన ఎఫ్1 స్పోర్ట్స్ డ్రామా, గ్రాఫిక్స్ ప్రధానంగా సాగిన డివోషనల్ యానిమేషన్ మూవీ, యంగేజ్ లవ్ డ్రామా లిటిల్ హార్ట్స్, స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమాల్లో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్న –ధురంధర్– ఈ ఏడాది విడుదలైన సినిమాల్లో పర్సనల్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచాయి. ఇక కేసరి చాప్టర్ 2, చావా, కుబేర, రైడ్ 2, కాల్, ఎలవన్ చిత్రాలు కూడా మంచి ఇంపాక్ట్‌ని కలిగించాయి.



ప్రియాంక ఖోల్గడే వైట్ ఫ్లోరల్ డ్రెస్‌లో అద్భుతంగా ఉంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com